RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## జర్నలిస్టుల అధ్యయన వేదిక డైరీ ఆవిష్కరణ



ప్రభాత సూర్యుడు , హైదరాబాద్: తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక 2024 సంవత్సరం డైరీని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గురువారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరేందుకు జర్నలిస్టులు తమవంతు కృషి చేయాలని సీఎం కోరారు. కార్యక్రమంలో వేదిక అధ్యక్షుడు బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మహ్మద్ సాదిక్ పాష, వైస్ ప్రెసిడెంట్లు కోదురు శ్రీనివాసరావు, జంగిటి వెంకటేష్, జాయింట్ సెక్రటరీ మధు మల్కేడికర్, కోశాధికారి సురేశ్ వేల్పుల, ఎక్జిక్యూటివ్ మెంబర్లు సోము సముద్రాల, కంచెరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



## 'ప్రభాత సూర్యుడు' క్యాలెండర్ ఆవిష్కరణ

### యాచారం మండల మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకుడు ఎండి గౌస్

యాచారం - ప్రభాత సూర్యుడు : యాచారం మండల కేంద్రంలో మండల మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు ఎండి గౌస్ ప్రభాత సూర్యుడు దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండీ గౌస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు సమాచారం సేకరించడంలో జర్నలిస్టుల పాత్ర చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాజిద్, సాబేర్, హకీమ్ పాల్గొన్నారు.



## ప్రభాత సూర్యుడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

### బీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి

యాచారం - ప్రభాత సూర్యుడు : యాచారం మండలం నంది వనపర్తి గ్రామ బిఎన్నార్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ప్రభాత సూర్యుడు దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను గ్రామస్తులతో కలిసి బుధవారంనాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిలకంటి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభాత సూర్యుడు పత్రిక ముందుండాలని ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని, చేర వేయాలని భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంది సుధాకర్, మూలి విష్ణు, మూలి పవన్ , ప్రభాత సూ-ర్యుడు రిపోర్టర్ పి బుగ్గ రాములు పాల్గొన్నారు.



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. గజ్వేల్ ఎమ్మెల్యేగా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలో స్పీకర్ చాంబర్‌లో కేసీఆర్ చేత స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

- ప్రభాత సూర్యుడు , హైదరాబాద్.




## హైనాల దాడిలో నష్టపోయిన రైతులకు పరిహారం పంపిణీ

యాచారం - ప్రభాత సూర్యుడు : యాచారం మండలం పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పార్వతమ్మ, తాటిపర్తి గ్రామానికి చెందిన బైకని అంజయ్య, అక్క తమ్ములు ఉమ్మడిగా గొర్రెల పెంప కంను నందివనపర్తి గ్రామములో చేస్తూ, జీవనోపాధి పొందుతున్న యాదవ కుటుంబాలు. వాళ్ళ మంద పైన గత సంవత్సరనర్ధం క్రితం హైనాల గుంపు 80 గొర్రె లను కొరికి చంపివేశాయి, అట్టి విషాద సంఘటన గురించి నంది వనపర్తి సర్పంచ్ ఉదయ శ్రీ అప్పట్లో ఉన్న స్థానిక ఫారెస్ట్ అధికారులు ఎఫ్ఎస్ఓ విజయ భాస్కర్ రెడ్డి, ఎఫ్‌బిఓ వినోద్, సిఐ లింగయ్య, వెటర్నరీ కిరణ్ కుమార్, సర్పంచ్ రమేష్‌కి సమాచా రం చేరవేసి స్థానిక ఎంక్వయిరీ అయిన నష్టపరిహారం డాక్టర్ కిరణ్ అంచనా వేసిన పిదప ఫారెస్ట్ అధి కారులకు అందచేశారు. అట్టి నష్ట వివరణ పైన జిల్లా సంయుక్త వెట ర్నరీ డాక్టర్ (జేడీ) ఒపీనియన్ ను ఫారెస్ట్ అధికారులు ఎఫ్ఎస్ఓ విజ యభాస్కర్ రెడ్డి తెలియచేయడంతో అది తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేకర్ రెడ్డి, సర్పం చ్ రమేష్, జేడీ వద్దకు బాధిత రైతు లను తీసుకెళ్ళి వివరించి రిపోర్ట్ తీసుకొని, మరల అరణ్య భవన్ డీఎఫ్ఓ కి అట్టి రిపోర్ట్ సర్పంచ్ ఉ దయ శ్రీ, రమేష్, బాధిత రైతులు కలసి అందచేశారు. దాంతో అన్ని రకాల పరిశీలన చేసి ఫారెస్ట్ అధి కారులు ఎఫ్ఆర్ఓ బావన సమ క్షంలో నందివనపర్తి సర్పంచ్ ఉద యశ్రీ , తాటిపర్థి సర్పంచ్ రమేష్, ఎఫ్ఎస్ఓ విజయభాస్కర్ రెడ్డి, ఎఫ్‌బిఓ వినోద్ సమక్షంలో బాధిత రైతులకు 7 లక్షల 70 వేల రూపా యల చెక్‌ను అందచేశారు. దాంతో అటవీ జంతువులు ఏమైనా నష్టం కలిగిస్తే మేము చర్యలు తీసుకుం టాము కానీ అటవీ ప్రాణాలకు ఇబ్బంది పెట్టకూడదు అని ఫారెస్ట్ అధికారులు తెలియచేశారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా మాస్టర్ చెఫ్

కుత్బుల్లాపూర్ -ప్రభాతసూర్యుడు : నారాయణ విద్యాసంస్థల్లో విద్యతోపాటు విద్యార్థులకు అన్ని రంగాల్లో అవగాహన కల్పిస్తున్నామని కుత్బుల్లాపూర్ లో గల సుచిత్ర బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జే.హేమలత అన్నారు. బుధవారం సుచిత్ర బ్రాంచ్ నారాయణ పాఠశాలలో మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వండుకొని తీసుకువచ్చిన వివిధ రకాల ఆహార పదార్థాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వడ్డిస్తూ వంటలు , ఆహార పదార్థాలు, పోషక విలువలు, వాటి విశిష్టత గురించి ప్రిన్సిపాల్ వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పురుషోత్తం రెడ్డి, కో ఆర్డినేటర్స్ అంబికా, దీప్తి, కిరణ్, పాఠశాల డీన్ ప్రకాష్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్స్ ప్రతిభ, యశోద, ఏవో చంద్రశేఖర్, పిఈటి శేఖర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



